

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 146 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 16 జనవరి 2025 | వెల : 4/-



## సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- తెలంగాణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ..
- తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పని తీరు భేషుగ్గా ఉందని
- ఈ నెలాఖరు లోపు నామినేటెడ్, కార్పొరేషన్ల ఛైర్మన్ల పదవులు భర్తీ
- తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, అధిష్ఠానం పెద్దలు నిర్ణయం తీసుకుంటారు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

## దేశ ప్రజల ప్రయోజనానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

# ఒక వేదిక

- దేశ భవిష్యత్తు కోసం ఇకపై కార్యాలయం వేదికగా ప్రణాళికలు
- ఏఐసీసీ కార్యాలయం ప్రారంభం..
- సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- అంత ఘన చరిత్ర ఉన్న ఈ పార్టీ దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం పాటు పడింది
- కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల చరిత్ర ఉంది
- ఆ పార్టీ ఏ స్వార్థం లేకుండా దేశం కోసం పని చేసింది
- ఇన్నేళ్లు దేశాన్ని నడిపిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోంది




న్యూఢిల్లీ

కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల చరిత్ర ఉందని.. ఆ పార్టీ ఏ స్వార్థం లేకుండా దేశం కోసం పని చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంత ఘన చరిత్ర ఉన్న ఈ పార్టీ దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం పాటు పడిందని ఆయన గుర్తు చేశారు. ఇన్నేళ్లు దేశాన్ని నడిపిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ అగ్రనేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. నిన్న కాకుండా మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నాయని గుర్తు చేశారు. అలాగే ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు కోసం ఇకపై ఈ కార్యాలయం వేదికగా ప్రణాళికలు రచించబోతున్నామని జోస్యం చెప్పారు. - మిగతా3లో



## దేశీయ విధానంలో యుద్ధనౌకల తయారీ గర్వకారణం

- వాయుసేన అమ్ములపొదిలోకి మూడు యుద్ధ నౌకలు..
- జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ
- నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది
- రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి ప్రారంభించాం
- ఇవన్నీ భారత్ లో తయారైనవే
- వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది



## కాంగ్రెస్ కొత్త కార్యాలయం ప్రారంభం

- ఈ కొత్త భవనానికి ఇందిరాగాంధీ భవన్ అనే పేరు
- అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ చేతుల మీదుగా కొత్త కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ
- భవనం నిర్మాణం పూర్తి కావడానికి 15 ఏళ్లు పట్టడం విశేషం.

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ



- ఎన్నికలపై జుకర్‌బర్గ్ కామెంట్..
- కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్
- కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైంది
- కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదు

## సుప్రీంకోర్టులోనూ కేటీఆర్‌కి నో రిలీఫ్



- ఫార్ములా ఈ కేసులో పూర్తిస్థయి విచారణకు లైన్ క్లియర్..!
- తనపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించినా కేటీఆర్‌కు ఊరట దొరకలేదు.
- ఉదయం 11 గంటలకు కేటీఆర్ ఈడీ విచారణకు కాబోతున్నారు
- ఇప్పటికే ఏ2, ఏ3లుగా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని కూడా విచారించింది

హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్‌కు కోర్టు కష్టాలు కొనసాగుతున్నాయి. ఫార్ములా-ఈ రేసుకు సంబంధించి తనపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించినా కేటీఆర్‌కు ఊరట దొరకలేదు. అరెస్టు చేయకుండా రక్షణ కల్పించలేమని, విచారణ జరిగేతీరాలని వ్యాఖ్యానించింది. హైకోర్టు ఆదేశాల్ని పరిశీలించాలంటూ ఈనెల 8న సుప్రీంకోర్టు మెట్లెక్కారు కేటీఆర్. తమ వాదనలు కూడా వినాలంటూ తెలంగాణ ప్రభుత్వం అప్పట్లోనే కెవియట్ పిటిషన్ దాఖలు చేసింది. కేసులో కేటీఆర్ ఏ1గా ఉండడంతో సుప్రీంకోర్టు విచారణపై సహజంగానే ఆసక్తి పెరిగింది. జస్టిస్ బేలా ఎం.త్రివేది - మిగతా3లో

# వ్యూహాలు... ప్రతి వ్యూహాలు

- బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడినా.. ఆ పార్టీ వ్యూహాల ముందు.. అధికార కాంగ్రెస్ ప్లాన్స్ ఫెయిల్ అవుతున్నాయి.
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును జైలుకు పంపాలన్న రేవంత్‌రెడ్డి ఎత్తులు ఫలించకపోగా, చోటామోటా నాయకులను కూడా జైల్లో పెట్టలేకపోతున్నారు
- తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఎత్తులు.. ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యూహాల ముందు చిత్తవుతున్నాయి.
- గత పాలకులు చేసిన ఒక్క అవినీతిని కూడా నిరూపించలేకపోతున్నారు.

హైదరాబాద్

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఆధిపత్య పోరు ఆగడం లేదు. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడినా.. ఆ పార్టీ వ్యూహాల ముందు.. అధికార కాంగ్రెస్ ప్లాన్స్ ఫెయిల్ అవుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును జైలుకు పంపాలన్న రేవంత్‌రెడ్డి ఎత్తులు ఫలించకపోగా, చోటామోటా నాయకులను కూడా జైల్లో పెట్టలేకపోతున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఎత్తులు.. ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యూహాల ముందు చిత్తవుతున్నాయి. తెలంగాణను పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటి నుంచి ఆరోపిస్తూనే ఉన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. సీఎంగా ఉన్నారు. కానీ, గత పాలకులు చేసిన ఒక్క అవినీతిని కూడా - మిగతా3లో



## మీ ఆవేదన.. ఆక్రోశం దేని కోసం

- తన రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం...
- ఆక్షేపణీయంగా ఉన్నాయంటూ ఎంపీ దర్మపురి అరవింద్‌కు తెలియజేశారు.
- 1983 నుంచి నేటి వరకు తన రాజకీయ జీవితం తెరచిన పుస్తకం
- పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏ నాడు, ఏ నాయకుడి వద్ద తాను మోకరిల్లింది లేదు...
- ఏ హెూదాలో విధులు నిర్వర్తించినా రాష్ట్ర అభివృద్ధి, రైతులు సంక్షేమం, పేదల పక్షపాతం తప్ప తనకు మరో ఎజెండా అయితే లేదు
- తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# దేశీయ విధానంలో యుద్ధనౌకల తయారీ గర్వకారణం

**ముంబై :** భారత వాయుసేన అమ్ములపొదిలోకి మరో మూడు యుద్ధనౌకలు వచ్చి చేరాయి. అధునాతన ఐఎన్ఎస్ సూరత్ ఐఎన్ఎస్ నీలగిరి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ యుద్ధనౌకలను ముంబైలోని నేవల్ డాక్‌యార్డ్‌లో ప్రధాని మోదీ వీటిని ప్రారంభించారు. అనంతరం మూడు నౌకలను జాతికి అంకితం చేశారు. ఇలా ఒకేసారి మూడు యుద్ధ నౌకలను ప్రారంభించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. వీటి రాకతో నేవీ బలం పెరుగనుంది. ఈ యుద్ధ నౌకలు భారత సైన్యానికి మరింత శక్తినిస్తాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణరంగంలో మేకిన్ ఇండియా ఆవిష్కృతమవుతోందన్నారు. ప్రపంచంలో బలమైనశక్తిగా భారత్ మారుతోందని వ్యాఖ్యానించారు. దేశీయ విధానంలో యుద్ధనౌకల తయారీ గర్వకారణమన్నారు.

**యుద్ధనౌకల విశేషాలు..**

ఐఎన్ఎస్ సూరత్.. ఇది పీ15%దీ% గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేసిన నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డిస్ట్రాయర్ వార్‌షిప్‌లలో ఒకటి. దీనిని 75 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేశారు. ఇందులో అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్ ప్యాకేజీలు, అధునాతన నెట్‌వర్క్-సెంట్రిక్ సామర్థ్యాలు ఉన్నాయి. ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్ట్ మొదటి నౌక. దీనిని శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో ఇండియన్ నేవీకి చెందిన వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించింది. సముద్రంలో ఎక్కువసేపు ఉండటం దీని సామర్థ్యం. అలాగే ఇందులో అధునాతన టెక్నాలజీతో రూపొందించారు. ఇది తరువాతి తరం స్వదేశీ యుద్ధనౌకలను సూచిస్తుంది.



ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 స్కార్పెన్ ప్రాజెక్టులో భాగంగా రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. జలాంతర్గామి నిర్మాణంలో ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ భాగస్వామ్యమైంది. సముద్ర భద్రతలో ఈ యుద్ధనౌక కీలకం కానున్నది.

# అమృత స్నానం.. పోటెత్తిన భక్తజనం

**లక్నో :** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో ప్రపంచంలోనే అతిపెద్ద అధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా సోమవారం ఉదయం పుష్య పూర్ణిమ స్నానంతో మొదలైంది. పన్నెండేళ్లకు ఒకసారి జరిగే ఈ కుంభమేళా 45 రోజులు పాటు కొనసాగనుంది. తొలిరోజు సాయంత్రం 6గంటల వరకు 1.65కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. అయితే, కుంభమేళాలో రెండోరోజు అమృత స్నానం కోసం భక్తులు పోటెత్తారు. కుంభమేళాలో మొదటి అమృత స్నానం మకర సంక్రాంతి శుభసందర్భంగా జరగనుంది. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో తెల్లవారు జామునుంచే గంగా, యమున, అంతర్వాహినిగా భావించే సరస్వతి నదుల త్రివేణి సంగమంలో సనాతన ధర్మంలోని 13 అఖాడాలకు చెందిన సాధువులు, రుషులు ఇవాళ పవిత్ర స్నానం ఆచరిస్తున్నారు. సనాతన ధర్మంలోని 13 అఖాడాల క్రమాన్ని మహా కుంభమేళా పరిపాలన విభాగం ఖరారు చేసింది. ప్రతి అఖాడాకు పవిత్ర స్నానాలు ఆచరించేందుకు సమయాన్ని షెడ్యూల్ చేశారు.శ్రీ పంచాయతీ అఖరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఖారా తొలుత అమృత స్నానం చేశారు. రెండు అఖరాలు ఉదయం 5.15 గంటలకు శిబిరం నుంచి బయలుదేరి 6.15గంటలకు ఘాట్ వద్దకు చేరుకున్నారు. 40 నిమిషాల పాటు వీరు పవిత్ర స్నానాలు చేశారు. అనంతరం 6.55 గంటలకు ఘాట్ నుంచి బయలుదేరి వెళ్లిపోయారు. ఆ తరువాత శ్రీ తపోనిధి



పంచాయతీ, శ్రీ నిరంజని అఖారా మరియు శ్రీ పంచాయతీ అఖారా ఆనంద్ ఉదయం 7.05 గంటలకు ఘాట్ వద్దకు చేరుకున్నారు. రెండు అఖారాలకు చెందిన నాగ సాధువులు 40 నిమిషాల పాటు పవిత్ర సంగమంలో అమృత స్నానం చేశారు. ఇలా.. వారికి కేటాయించిన సమయం ప్రకారం అఖారాలు ఘాట్ వద్దకు చేరుకొని పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు.యూపీ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ ట్విటర్ ఖాతాలో మహాకుంభ మేళాలో మంగళవారం తెల్లవారు జామున తీసిన కొన్ని ఫొటోలను షేర్ చేశారు. ఇది మన సనాతన సంస్కృతి మరియు విశ్వాసానికి సజీవ రూపం అని రాశారు. మకర సంక్రాంతి సందర్భంగా మహాకుంభ మేళాలో ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద మొదటి అమృత స్నానం ఆచరించి పుణ్యం పొందిన భక్తులందరికీ అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ కొత్త కార్యాలయం ప్రారంభం

**న్యూఢిల్లీ :** గత 47 ఏళ్లుగా దేశ రాజధాని ఢిల్లీలోని 24 అక్బర్ రోడ్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం చరిత్ర నేటితో ముగిసింది. కాంగ్రెస్ పార్టీ తన కొత్త జాతీయ కార్యాలయాన్ని కోట్లా రోడ్ లోని 9-ఏ ప్లాట్ వద్ద నిర్మించిన ఇందిరాగాంధీ భవన్ లో ప్రారంభించింది. ఈ కొత్త కార్యాలయం ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంటరీ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి సుమారు 400 మంది హాజరయ్యారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సంలో జాతీయ జెండా ఆవిష్కరించి, వందే మాతరం గీతాన్ని ఆలపించారు.

కొత్త కార్యాలయం ప్రత్యేకతలు

ఈ కొత్త భవనానికి ఇందిరాగాంధీ భవన్ అనే పేరు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఇందిరాగాంధీ స్థానం ఎంతో విశిష్టమైందని నాయకులు గుర్తుచేసుకున్నారు. 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ పరిపాలనా, వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మితమైంది.

అంతస్తుల కేటాయింపు

ఐదో అంతస్తులో మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ప్రత్యేక కార్యాలయాలు.

నాలుగో అంతస్తు: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శుల కోసం.

మూడో అంతస్తు: రాష్ట్ర ఇంచార్జుల కోసం.

రెండో అంతస్తు: ఏఐసీసీ కార్యదర్శులకు కేటాయించారు.

పైగా కొత్త కార్యాలయంలో మీడియా ప్రతినిధులకు గ్రౌండ్ ఫ్లోర్ వరకే అనుమతి ఉంది. బిజేపీ ప్రధాన కార్యాలయంలో కూడా ఇలాంటి విధానమే ఉండడం గమనార్హం.

కొత్త కార్యాలయం నిర్మాణం వెనుక కారణాలు

2005-2006లో, సుప్రీంకోర్టు ఒక కీలక ఆదేశం జారీ చేసింది. రాజకీయ పార్టీలు తమ కార్యాలయాలను ప్రభుత్వ



భవనాల్లో కలిగి ఉండకూడదని నిర్దేశించింది. ఆ తరువాత, కాంగ్రెస్ పార్టీ 2009లో కొత్త కార్యాలయం నిర్మాణం చేయాలని భావించింది. అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ చేతుల మీదుగా కొత్త కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం జరిగింది. అయితే భవనం నిర్మాణం పూర్తి కావడానికి 15 ఏళ్లు పట్టడం విశేషం.కాంగ్రెస్ కొత్త కార్యాలయం దేశ రాజధాని ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లో నిర్మితమైంది. ఇది భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయానికి కేవలం కొద్ది దూరంలోనే ఉంది.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల చరిత్ర**

24 అక్బర్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ పాత కార్యాలయం 1978 నుంచి జనవరి 15, 2025 వరకు వరకు కొనసాగింది. 1977లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత, అప్పటి రాజ్యసభ ఎంపీ గడ్డం వెంకటస్వామి (కాక), తన అధికారిక నివాసాన్ని కాంగ్రెస్ పార్టీకి తాత్కాలిక కార్యాలయంగా అందించారు. ఈ కార్యాలయంలో ఉన్నప్పుడే.. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విజయాలు అందాయి. కానీ గత 10 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికల్లో ఓటమి చవిచూసింది..

విజయాలు: 1980, 1984, 1991, 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది.

పరాజయాలు: 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుస పరాజయాలు.

**ఇందిరాగాంధీ భవన్: కొత్త అధ్యాయం**

ఈ కొత్త కార్యాలయం కాంగ్రెస్ పార్టీకి ప్రేరణగా నిలుస్తుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. నూతన కార్యాలయం ప్రారంభంతో, పార్టీ కార్యకలాపాలను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇందిరా భవన్ ప్రారంభంతో, కాంగ్రెస్ పార్టీ తన చరిత్రలో మరో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. 24 అక్బర్ రోడ్ లోని విజయాల గౌరవాన్ని గుర్తుంచుకుంటూనే, ఈ కొత్త భవనం కొత్త విజయాలకు వేదిక కావాలని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ




**న్యూఢిల్లీ:** భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తుక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు. మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

## ఈడీ విచారణకు గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాపై ఈడీ విచారణకు హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. మార్చిలో అరెస్ట్ అయిన 56 ఏళ్ల రాజకీయ నాయకుడిపై ప్రత్యేక మనీ లాండరింగ్ ప్రివెన్షన్ యాక్ట్ (ఖఓఒం) కోర్టు ముందు ఫెడరల్ ఏజెన్సీ గత సంవత్సరం ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌పై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద విచారణ జరపడానికి అవసరమైన అనుమతిని హోంమంత్రిత్వ శాఖ ఇటీవల మంజూరు చేసిందని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది.కేజ్రీవాల్‌ను వ్యక్తిగతంగానే కాకుండా ఆయన రాజకీయ పార్టీ ఆప్ జాతీయ కన్వీనర్‌గా కూడా నిందితుడిగా చేర్చారు. ఢిల్లీ ఎక్సైజ్ "స్కామ్"కి "ప్రధాన సూత్రధారి, కీలక కుట్రదారు" అని మాజీ ముఖ్యమంత్రిని ఈడీ అభివర్ణించింది. రాష్ట్ర మంత్రి, ఆప్ నాయకులు, ఇతరులతో కలిసి ఆయన పనిచేశారని ఆరోపించింది.ఆప్ ఒక రాజకీయ పార్టీ కాబట్టి, భారతదేశ పౌరుల సంఘం లేదా సంస్థగా నిర్వచించవచ్చని, అందువల్ల దీనిని ఖఓఒం సెక్షన్ 70లో పేర్కొన్నట్టుగా "కంపెనీ"గా వర్గీకరించవచ్చని ఈడీ గతంలో పేర్కొంది.'నేరం జరిగిన సమయంలో కేజ్రీవాల్ ఆప్‌కి బాధ్యత వహిస్తున్నందున, ఆయన, అలాగే ఆయన పార్టీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద పేర్కొన్న నేరాలకు దోషులుగా పరిగణనలోకి వస్తారు. విచారణ, శిక్షకు గురవుతారు' అని ఈడీ పేర్కొంది.2021-22 సంవత్సరానికి ఢిల్లీ ప్రభుత్వ లిక్కర్ పాలసీని రూపొందించడంలో, అమలు చేయడంలో అవినీతి, మనీలాండరింగ్ ఆరోపణలకు సంబంధించినది ఈ ఎక్సైజ్ కేసు. తరువాత ఈ పాలసీని రద్దు చేశారు. ఆరోపణలపై అఃఎ విచారణకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎ ఐ సక్సేనా సిఫారసు చేశారు. తదనంతరం, ఈడీ ఖఓఒం కింద కేసు నమోదు చేసింది.2022 ఆగస్టు 17న నమోదు చేసిన సీబీఐ ఈఎఖీను పరిగణనలోకి తీసుకుని, ఈడీ 2022 ఆగస్టు 22న ఆరోపణలను పరిశోధించడానికి మనీలాండరింగ్ కేసును దాఖలు చేసింది.

## దాచనక్కర్లేదు.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో అసలు నిజం బయటపడింది..

**బీజేపీ చీఫ్ జేపీ నడ్డా ఫైర్**



కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆ పార్టీ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్‌ను టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు.. ఇటీవల మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బీజేపీపై విమర్శలు గుప్పించారు.. రాజ్యాంగాన్ని కించపరిచేలా.. దేశ స్వాతంత్రపోరాటాన్ని అవమానపరిచేలా భగవత్ మాట్లాడారనీ మండిపడ్డారు. రాజ్యాంగం పునాదుల మీద దేశప్రజలతో కాంగ్రెస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు.. ఈ క్రమంలోనే.. ప్రతిపక్షం బీజేపీతో మాత్రమే కాదు.. దేశంతోనూ పోరాడుతోందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో దుమారం రేపాయి.. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బహిర్గతమైందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కొత్త కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. " మన భావజాలం ఆర్ఎస్ఎస్ భావజాలం వలె వేల సంవత్సరాల నాటిది.. అది వేల సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ భావజాలంతో పోరాడుతూనే ఉంది. మనం.. న్యాయమైన పోరాటం చేస్తున్నామని అనుకోవద్దు. ఇందులో ఎలాంటి న్యాయమూ లేదు. బిజెపి లేదా ఆర్ఎస్ఎస్ అనే రాజకీయ సంస్థతో పోరాడుతున్నామని మీరు విశ్వసిస్తే, ఏమి జరుగుతుందో మీకు అర్థం కాదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మన దేశంలోని ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. ఇప్పుడు మనం బీజేపీ, ఆర్ఎస్ఎస్ తోపాటు.. భారత రాష్ట్రంతో పోరాడుతున్నాం." అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ ఇప్పుడు బీజేపీపైనే కాకుండా భారత రాష్ట్రంపై కూడా పోరాడుతోందన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తంచేసింది..ఆ పార్టీ నేత అమిత్ మాల్వియా రాహుల్ వీడియోని %శ%లో షేర్ చేశారు. రాహుల్ ఇప్పుడు భారత రాజ్యానికి వ్యతిరేకంగా బహిరంగంగా యుద్ధం ప్రకటిస్తున్నారని ఆయన రాశారు. అదే సమయంలో, కాంగ్రెస్ అసలు నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశారని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు.

**జేపీ నడ్డా ఫైర్..**

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ.. 'ఇకపై దాచాల్సిన అవసరం లేదు, కాంగ్రెస్‌లోని అసహ్యకరమైన నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశాడు. తాను భారత రాష్ట్రంపై పోరాడుతున్నానని.. దేశానికి తెలిసిన విషయాన్ని స్పష్టంగా చెప్పినందుకు రాహుల్ గాంధీని నేను అభినందిస్తున్నాను.. రాహుల్ గాంధీ, ఆయన చుట్టూ ఉన్నవారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే. దేశం పరువు తీయాలని, కించపరచాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారు. పదే పదే ఆయన చేస్తున్న పనులు ఈ నమ్మకానికి బలం చేకూర్చాయి. భారత్‌ను ముక్కలు చేసి, విభజించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కటీ చేశారు.. చెప్పారు' అని ఎక్స్ వేదికగా నడ్డా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మండి పడ్డారు.

# మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం

**హైదరాబాద్ :** నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ.. కేంద్రం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్థానిక బీజేపీ ఎంపీ ధర్మపూరి అరవింద్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం స్పందించారు. ఆ క్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా తనపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి తుమ్మల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాకుండా.. ఒక రైతుగా తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా.. పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తాను ధన్యవాదాలు తెలియజేశానని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం...ఆక్షేపణీయంగా ఉన్నాయంటూ ఎంపీ దర్మపురి అరవింద్‌కు తెలియజేశారు. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని తాను ఊహించలేదని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కానివని స్పష్టం చేశారు.

1983 నుంచి నేటి వరకు తన రాజకీయ జీవితం తెరచిన పుస్తకమన్నారు. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏ నాడు, ఏ నాయకుడి వద్ద తాను మోకరిల్లింది లేదు... ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నదని తెలిపారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితమే తప్ప వ్యక్తిగత స్వార్థం లేదు... ఇకపై ఉండబోదు కూడా అని స్పష్టం చేశారు. ఆ నాడు నందమూరి తారక రామారావు లాంటి మహానుభావుడి నుంచి నేడు రేవంత్ రెడ్డి వరకు ఏ కేబినెట్‌లో పని చేసినా, ఏ హోదాలో విధులు నిర్వర్తించినా రాష్ట్ర అభివృద్ధి, రైతులు సంక్షేమం, పేదల పక్షపాతం తప్ప తనకు మరో ఎజెండా అయితే లేదన్నారు.

చంద్రబాబు నాయుడు కావచ్చు... చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కావచ్చు.. రాజకీయంగా, సిద్ధాంత పరంగా తనతో విభేదించవచ్చు కానీ.. ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల తన



కమిట్‌మెంట్‌ను ప్రశ్నించ లేదని వివరించారు. నాయకుడు ఎవరైనా, పార్టీ ఏదైనా ప్రజాహితమే తన అభిమతంగా పని చేశానని చెప్పారు. తనను పార్టీలో చేర్చుకోండి, టికెట్ ఇవ్వండి, పదవి ఇవ్వండంటూ ఈ 40 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఏనాడు, ఎవరిని అడిగింది లేదని తెలిపారు. తన వల్ల సమాజానికి మంచి జరగుతుంది, తన పని తీరుతో రాష్ట్రానికి మేలు జరుగుతుందని విశ్వసించి ఆయా పార్టీల నేతలను తనను కోరుకున్నారని గుర్తు చేశారు. ప్రజలు ఆదరించారు తప్ప... తాను ఏ పార్టీ గుమ్మం ముందు, ఏ నాయకుడు వద్ద సాగిలపడింది లేదని స్పష్టం చేశారు.

ఈ తన రాజకీయ జీవితంలో ఉమ్మడి రాష్ట్రంలో కానీ.. తెలంగాణ రాష్ట్రంలో కానీ.. ఏ మూలకు వెళ్లినా అక్కడ అభివృద్ధి ఆనవాళ్లలో తన గుర్తులు కనిపిస్తాయన్నారు. సాగునీటి ప్రాజెక్టులైనా, జాతీయ రహదారులైనా వాటి నిర్మాణంలో తన పాత్ర, తన శ్రమ ఉంటుందని తెలిపారు. మీరు పుట్టి పెరిగిన నిజామాబాద్ జిల్లాలోనే కౌలాస్ నాలా, సింగీతం కల్యాణి, లక్ష్మీ కెనాల్, శారదా సాగర్, లక్ష్మీ సాగర్, ఇందల్వాయి, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ రూపకల్పన నుండి పూర్తి చేయడం వరకు ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగినవేనని ఈ లేఖలో గుర్తు చేశారు. ఆ సమయంలో మీ నాన్నగారు ఉన్నారు కానీ.. మీరు ఎక్కడ, ఏ పార్టీలో ఉన్నారో కూడా తనకు తెలియదన్నారు. స్వర్గీయ పీవీ నర్సింహారావు హయాంలో వరద కాల్వ మంజూరు చేయించడంలో తన పాత్ర గురించి మీ జిల్లా ప్రజలను, నాయకులను అడిగి తెలుసుకుంటే మంచిదంటూ ఎంపీ దర్మపూరి అరవింద్‌కు హితవు పలికారు.

ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణమైన, నిర్మాణంలోనున్న ఏ జాతీయ రహదారి తీసుకున్నా.. వాటి మంజూరులో, నిర్మాణంలో తన ప్రయత్నంతోపాటు ప్రమేయం సైతం ఉందని స్పష్టం చేశారు. మీరు పార్టీలో కేంద్ర మంత్రులుగా పని చేసిన, చేస్తున్న శ్రీ నితిన్ గడ్కరి గారిని, శ్రీ కిషన్ రెడ్డి గారిని అడిగితే తన పాత్ర, ప్రమేయం గురించి వారే వివరిస్తారన్నారు. ముఖ్యమంత్రులు ఎవరైనా, వారి సహకారం తీసుకుని రాష్ట్రాభివృద్ధి కోసం పని చేశానని స్పష్టం చేశారు. జైకా నిధులతో %ా==% ప్రారంభించడం వెనుక తన పాత్ర ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిర్మించిన అన్ని రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు (కాళేశ్వరం మినహా) తన ప్రమేయం లేకుండా జరిగింది లేదన్నారు.

మీరు మొదటి సారి ఎన్నికల్లో నిలబడినప్పుడు, ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపరు గురించి తానిక్కడ ప్రస్తావించ లేదని.. ఎందుకంటే ఆ సమయంలో తాను నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తాజాగా తాను వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో జాతీయ పసుపు బోర్డు సాధించుకోవడం తన బాధ్యతగా భావించి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తూ వచ్చానని తెలిపారు. పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపానని.. దీంట్లో మీకున్న అభ్యంతరం ఏమిటి? మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం? బోర్డు ప్రకటన, ఏర్పాటు విషయంలో మీరు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించ లేదు. అయినా రైతుల ప్రయోజనాల దృష్ట్యా తాము సంయమనం పాటించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బోర్డు ఏర్పాటు విషయంలో తగినంత సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని గతంలోనే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఇక బోధన్ చక్కెర కర్మాగారం గురించి సైతం మీరు ప్రస్తావించారని.. ఇది రాష్ట్ర పరిశ్రమల శాఖ పరిధిలోని అంశమని.. అయినా మంత్రివర్గ సభ్యుడిగా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. సంబంధిత మంత్రితో మాట్లాడి.. ఏం చేయాలి.. ఎలా చేయాలో అది చేస్తామని ఈ లేఖ ద్వారా ఎంపీ దర్మపురి అరవింద్‌కు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో.. స్థాయి దిగజార్చుకుని మీరు మాట్లాడిన మాటలు సరైనవి కావని తాను భావిస్తున్నానన్నారు. రెండు పర్యాయాలు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన మీరు ఇంతటి అధమ భాషను వాడటం సభ్యత అనిపించుకోదని ఎంపీ అరవింద్‌కు సూచించారు. పరిపక్వత లేని మాటలు మాట్లడకుండా, కొద్దిగా సహనంతో, రాజకీయ పరిజానంతో మాట్లాడితే బాగుంటుందని ఆయనకు హితవు పలుకుతున్నానన్నారు. మీ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూన్నానని.. వాటిని మీ విజ్ఞతకే వదిలేస్తున్నానంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# దుర్గం చెరువు 4 నెలల్లో శాశ్వత పరిష్కారం

**హైదరాబాద్ :** దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ విషయంలో వివాదాలకు ఆస్కారం లేకుండా 4 నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. హైడ్రా కార్యాలయంలో దుర్గం చెరువు పరిసరవాసులతో ఆయన సమావేశమయ్యారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ విషయంలో వివాదాలకు ఆస్కారం లేకుండా చూస్తామన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణలో సంబంధిత ప్రభుత్వ శాఖలతో పాటు.. ఐఐటీ, బిట్స్‌పిలానీ, జేఎన్‌టీయూ వంటి విద్యా సంస్థల ఇంజినీర్లను కూడా భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ ఆర్ ఎస్‌సీ), సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, హెచ్ ఎండీఏ ఇలా అన్ని శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసి సమస్యకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు.ఎన్ఆర్ఎస్సీ శాటిలైట్ ఇమేజీలను, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేసిన తర్వాత తుది నివేదికను రూపొందిస్తామని రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి గతంలో హెచ్ ఎం డీఏ ఇచ్చిన ప్రిలిమనరీ నోటిఫికేషన్‌పై పరిసరప్రాంతాల నివాసితుల అభ్యంతరాలను రంగనాథ్ పరిశీలించారు. ఆ తర్వాత నివాసితుల వాదనలను రికార్డు చేశారుఈ కార్యక్రమంలో మొత్తం 6 కాలనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని వారి వద్ద ఉన్న సమాచారాన్ని లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మెన్ గా ఉన్న రంగనాథ్ కు అందజేశారు. ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి అభ్యంతరాలను అందజేశారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించి 25 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరారు.25 ఏళ్ల కాలంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఏనాడూ తమ వాదనలు ఇలా బహిరంగంగా వినలేదని చెప్పుకొచ్చారు. తమను హైడ్రా ప్రధాన కార్యాలయానికి పిలిపించి ఎఫ్‌టీఎల్



అంశంలో తమ అభ్యంతరాలను విని పరిష్కార మార్గాలు కనుక్కొంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.కాలంలో ఎఫ్‌టీఎల్ పైన ఒక్కో విభాగం ఒక్కో లెక్క చెబుతోంది. మిగతా చోట్ల చెరువులు మాయం అయితే.. ఇక్కడ ఈ చెరువు ఎఫ్‌టీఎల్ పెరుగుతూ వస్తోంది. వాస్తవానికి 65.12 ఎకరాలు కాగా.. ఇప్పుడు ఒక్కో శాఖ ఒక్కో లెక్క చెబుతోంది. సామాజిక మాధ్యమాలు, కొన్ని మీడియా సంస్థలు తమను కబ్జాదారులుగా చూపెడుతున్నార?" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ఖాళీగా ఉన్న స్థలాల్లో ఇల్లు కట్టుకోలేకపోతున్నామని? అలాగే అవసరాలకు తమ ఇంటిని అమ్మలేకపోతున్నామని పలువురు ఫిర్యాదు చేశారు."2000 సంవత్సరంలో భారీ వర్షాలకు చెరువు నిండి.. చుట్టు పరిసర ప్రాంతాల్లో వరద నీరు నిలిచింది. దానిని పరిగణలోకి తీసుకునే ఎఫ్‌టీఎల్ అంటున్నార?. అప్పటి నుంచి వివాదం నెలకొంది. ఎఫ్‌టీఎల్ నిర్ధారించినప్పుడు తమ వాదనలను పరిగణలోకి తీసుకోవాలి" అని కాలనీ వాసులు కోరారు.అందరి వాదనలను పరిగణనలోకి తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. శాస్త్రీయ పద్ధతులు పాటించి ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ధారిస్తామన్నారు. లేక్ మేమోయిాస్, గ్రామ రికార్డులు సర్వే నంబర్ల ఆధారంగా ఎవరూ ప్రశ్నించడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# కరీంనగర్ లో కాలువకు గండి..

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతం అయింది. ఈనెల ఒకటి నుంచి సాగునీటిని విడుదల చేస్తున్న అధికారులు కాలువలపై పర్యవేక్షణ లేకుండా పోయింది. మిడ్ మానేర్ నుంచి రైట్ సైడ్ కెనాల్ కు 250 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆ నీరు తోటపల్లి రిజర్వాయర్ నుంచి మానకొండూర్ హుస్నాబాద్ నియోజకవర్గాలకు సాగునీరు అందుతుంది. తిమ్మాపూర్ మండలం పీచుపల్లి నుంచి మానకొండూరు మండలం చెంజర్ల వరకు ఉన్న ఉపకాలువకు నీటిని విడుదల చేశారు. మెట్టప్రాంతమైన చివరి ఆయకట్టు చెంజర్లకు సాగునీరు అందాలంటే కాస్త ఎక్కువ నీరు వదిలారు. దీంతో మన్నెంపల్లి వద్ద తెల్లవారుజామున వరద ఉధృతికి గండి పడింది. వెంటనే గ్రామస్థులు అధికారులకు సమాచారం అందించగా కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు.కాలువకు గండి పడంతో వరద నీరు మన్నెంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ముంచెత్తింది. పలు ఇళ్లలోకి వరద నీరు చేరింది. పండగ పూట పిండివంటలు చేసుకునేందుకు సిద్ధమైన ఎస్సీ కాలనీ వాసులు కాలువ నీరు ఇళ్లలోకి చేరడంతో సామాగ్రి తడిసి ముద్దయింది. పంట పొలాలు నీటమునగాయి. కాలువ గండితో పంట నష్టంతో పాటు ఇంట్లో సామాను తడిసి పండుగ పుట ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఎస్సీ కాలనీ వాసులతోపాటు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.మన్నెంపల్లి వద్ద కాలువకు గండి పడడం ఇది నాలుగోసారి. గతంలో గండి పడ్డప్పుడు గ్రామస్తుల ఆందోళనకు దిగి ఇక ముందు గండి పడకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా మట్టి పోసి వదిలేశారు. కాలువ పక్కన గుట్ట ఉండడంతో వరద నీరు పోయేందుకు అక్కడ డిపి ఏర్పాటు చేశారు. కాలువ లో వరద ఉధృతి ఎక్కువగా ఉండడం... మట్టితో పోసిన కట్ట కావడంతో గండి పడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి కాంక్రీట్ తో కట్టను నిర్మించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం సీసీ తో కట్ట నిర్మించిన తర్వాతే కాలువకు నీటిని విడుదల చేయాలని మాజీ సర్పంచ్ అంజయ్య తో పాటు గ్రామస్తులు కోరుతున్నారుకాలువ గండిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా తీశారు. గ్రామస్తులకు ఫోన్ చేసి కాలువ గండితో ప్రజలు పడ్డ ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకుని సహాయక చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ గండి పడ్డ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. కాలువ గండితో వరద నీరు పోటెత్తి ఇళ్ళలోకి నీళ్ళు చేరిన బాధితులను పరామర్శించి దైర్యం చేప్పారు. సహాయక చర్యలు ముమ్మరం చేసి నష్టపోయిన వారికి తగిన పరిహారం చెల్లించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కి ఫోన్ చేసి కాలువ గండితో గ్రామస్తులు రైతుల ఇబ్బందులు పడకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి సంజయ్ కోరారు. కాలువకు నీటిని నిలిపి వేసిన ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తు పనుల్లో నిమగ్నమయ్యారు.

## సుప్రీంకోర్టులోనూ కేటీఆర్‌కి నో రిలీఫ్..

-మొదటిపేజీ తరువాయి

ధర్మాసనం ఎదుట.. తెలంగాణ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు ముకుల్ రోహత్గి. పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతోందని.. ఈ సమయంలో కేసు కొట్టివేత తగదని కోర్టుకు చెప్పారు. కానీ.. ప్రొసీజర్ ఉల్లంఘన జరిగి ఉండొచ్చు తప్ప.. కేటీఆర్ ఎక్కడా ఆర్థిక లబ్ది పొందలేదని, పాలసీ డెసిషన్‌ని మాత్రమే అమలు చేశారని వాదించారు డిఫెన్స్ లాయర్. రాజకీయ ప్రోద్బలంతో ప్రత్యర్థులు పెట్టిన కేసు కనుక.. కొట్టివేసి తమ క్లయింట్‌కు రిలాక్సేషన్ ఇవ్వాలని వేడుకున్నారు కేటీఆర్ తరపు అడ్వొకేట్. కానీ.. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకునే ప్రసక్తే లేదని, లోతైన విచారణ జరగాల్సిందేనని తేల్చేసింది సుప్రీంకోర్టు. అవసరమైతే మళ్లీ హైకోర్టుకు వెళ్లే అవకాశం ఇవ్వాలన్న కేటీఆర్ వినతిని కూడా తిరస్కరించింది. తనపై నమోదైన ఏని కొట్టేయాలంటూ వేసిన క్వాష్ పిటిషన్‌ను విధిలేని పరిస్థితుల్లో కేటీఆర్ వెనక్కు తీసుకోవాల్సి వచ్చింది. దీంతో.. కేసును డిస్మిస్ చేస్తున్నట్టు స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఆవిధంగా కేటీఆర్ క్వాష్ పిటిషన్ ఎపిసోడ్ అడ్డం తిరిగింది.

ఇదిలా ఉంటే.. రేపు ఉదయం 11 గంటలకు కేటీఆర్ ఈడీ విచారణకు కాబోతున్నారు. ఇప్పటికే ఏ2, ఏ3లుగా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని కూడా విచారించింది ఈడీ. వాళ్లిచ్చిన వాంగ్మూలాల ఆధారంగా కేటీఆర్‌ని ప్రశ్నించబోతోంది ఈడీ. ఏసీబీ విచారణ సమయంలో తనతో పాటు అడ్వొకేట్‌ను అనుమతించాలని కోర్టుకెక్కారు కేటీఆర్. కానీ.. ఈడీ విచారణకు మాత్రం అడ్వొకేట్ సాయం లేకుండా ఒంటరిగానే వెళ్లబోతున్నారు. ఈడీ అధికారులు కేటీఆర్‌పై సాయంత్రం దాకా ప్రశ్నల వర్షం కురిపించే అవకాశముంది. ఫార్ములా-ఈ లావాదేవీల్లో మనీలాండరింగ్ జరిగిందని, ఆర్బీఐ మార్గదర్శకాల్ని బేఖాతరు చేసి నిధుల మళ్లింపు చేశారన్నది ఈడీ మోపిన అభియోగం. ఇదిలా ఉంటే.. గురువారం ఈడీ విచారణ ముగిసిపోగానే.. ఏసీబీ మళ్లీ సీన్లోకి రాబోతోంది. మాజీమంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులిచ్చేందుకు సిద్ధమౌతున్నట్టు తెలుస్తోంది. ఫార్ములా ఈ-రేసు కేసులో జనవరి 9వ తేదీ తొలిసారి ఏసీబీ విచారణకు హాజరయ్యారు కేటీఆర్. ఎనభైదాకా ప్రశ్నలడిగారని, అరిగిపోయిన రికార్డుల్లా అడిగిందే అడుగుతున్నారని ఎద్దేవా చేసిన కేటీఆర్‌ను.. మళ్లీ ఇంటరాగేట్ చేసేందుకు రెడీ ఔతోంది ఏసీబీ. ఇలా.. ఊపిరి పీల్చుకునే గ్యాప్ ఇవ్వకుండా కేటీఆర్‌ని దర్యాప్తు సంస్థలు రౌండప్ చేయడంతో.. ఫార్ములా-ఈ రేస్ కేసు ఏ మలుపు తీసుకుంటుంది అన్న ఆసక్తి అంతకంతకూ పెరుగుతోంది.

## దేశ ప్రజల ప్రయోజనానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఒక వేదిక

-మొదటిపేజీ తరువాయి

రాబోయే రోజుల్లో పేద ప్రజలందరికీ ఇక్కడి నుంచే దశ దిశ నిర్ధారిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలోనే మేటి దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు విధి విధానాలు రూపొందిస్తామన్నారు. దేశ ప్రజలకు ఇది పండగ రోజు అని ఆయన అభివర్ణించారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ ఈ రోజు అద్భుతమైన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుందని తెలిపారు. దేశ ప్రజల ప్రయోజనానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఒక వేదిక కాబోతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్మెంట్ కోరామన్నారు. అపాయింట్‌మెంట్ వచ్చిన వెంటనే వారిని కలిసి.. తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తామన్నారు.

## వ్యూహాలు... ప్రతి వ్యూహాలు

-మొదటిపేజీ తరువాయి

నిరూపించలేకపోతున్నారు. కాళేశ్వరం, విద్యుత్‌కొనుగోళ్ల ఒప్పందాలపై వేసిన కమిషన్ల విచారణ కొనసా?.గుతోంది. ఇక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కొలిక్కి రాలేదు. ఫార్ములా ఈ కార్ రేసులో అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధులు కేటాయించడం వ్యవహారంలో కేసు నమోదు.. ధరణిలో అక్రమాలు, గొర్రెల పంపిణీ పథకం, మిషన్ భగీరథలో అక్రమాలు ఇలా చాలా అంశాలు ఉన్నాయి. కానీ, ఇప్పటి వరకు ఒక్క అవినీతిని కూడా రేవంత్ సర్కార్ నిరూపించలేకపోయిందిఇదిలా ఉంటే.. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా.. బీఆర్ఎస్ నేతలు తామే అధికారంలో ఉన్నట్లు ప్రభుత్వంపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరే సీఎం రేవంత్‌రెడ్డితోపాటు, ఆయన క్యాబినెట్‌లోని 10 మందిని ముప్పు తిప్పలు పెడుతున్నారు. బీఆర్ఎస్ విమర్శలు, ఆరోపణలను మంత్రులు, ఎమ్మెల్యేలు తిప్పికొట్టడంలో విఫలమవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ నేతల దూకుడు కొనసాగుతోంది. కేటీఆర్, హరీశ్‌రావులకు తోడు.. ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, పాడి కౌషిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ తోడవడంతో అధికార పార్టీపై విమర్శల దాడి కొనసాగుతోంది.ఇక సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు కనీసం సీఎంగా చూడడం లేదు. నోటికి ఎంత వస్తే అంత మాట అనేస్తున్నారు. అయినా ఏమి చేయలేని పరస్థితిలో అధికార పార్టీ నేతలు ఉన్నారు. అప్పుడప్పుడు కేసులు పెడుతున్నా.. అరెస్టులు చేస్తున్నా.. అవన్నీ మొక్కుబడిగానే మారుతున్నాయి. బీఆర్ఎస్ నేతలను కంట్రోల్ చేయలేకపోతున్నాయి. లగచర్ల కేసులో పట్నం మహేందర్‌రెడ్డిని అరెస్టు చేసిన 20 రోజులకే బెయిల్ వచ్చింది. ఇక పాడి కౌషిక్‌రెడ్డిపై ఇప్పటికే పలు కేసులు పెట్టారు. అరెస్టు చేసిన ఒకటి రెండు రోజులకు మించి జైల్లో పెట్టలేకపోతున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై అధికారిక కార్యక్రమంలో కొట్టేంత పని చేసినా.. అధికార పార్టీ ఏమీ చేయలేని పరిస్థితిలో ఉంది. మూడు కేసులు పెట్టి అరెస్టు చేసినా.. వెంటనే బెయిల్ వచ్చేసింది.కౌషిక్‌రెడ్డిని ఈసారి ఎలాగైనా జైల్లో పెట్టాలని రేవంత్ సర్కార్ ప్లాన్ చేసింది. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుల ఎందుటే పాడి కౌషిక్‌రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యేను కొట్టినంత పనిచేశాడు. అయినా ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. మంత్రులు ముగ్గురితో కేసులు పెట్టించినా.. సెలవు రోజు చూసి అరెస్టు చేసినా.. కనీసం ఒక్క రోజు కూడా జైల్లో ఉంచలేకపోయారు. దీంతో అధికార పార్టీలో సమన్వయలోపం.. అధికారులు అధికారులు, పోలీసులు అధికార పార్టీకి సహకరించడం లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం




**ఢిల్లీ:** సూర్యాపేట లేదా ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ రానున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మహేశ్ గౌడ్ వెల్లడించారు. ఈ నెలాఖరు లోపు నామినేటెడ్, కార్పొరేషన్ల ఛైర్మన్ల పదవులు భర్తీ చేయనున్నట్లు ఆయన సంచలన విషయాన్ని ప్రకటించారు. ఇవాళ (బుధవారం) ఏఐసీసీ కేంద్ర కార్యాలయం "ఇందిరా భవన్" ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీకి వచ్చినట్లు టీపీసీసీ చీఫ్ చెప్పారు.

ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పని తీరు భేషుగ్గా ఉందని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రశంసించారని మహేశ్ కుమార్ చెప్పారు. జీహెచ్‌హెంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కేసీ వేణుగోపాల్ దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, అధిష్ఠానం పెద్దలు నిర్ణయం తీసుకుంటారని మహేశ్ గౌడ్ చెప్పుకొచ్చారు. పీసీసీ కార్యవర్గ కూర్పుపై ఇవాల్టి సమావేశంలో చర్చ జరిగిందని వెల్లడించారు. కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో ఉన్న వారికే పార్టీ పదవులు వరిస్తాయని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి





### -క్రీడల్లో గెలుపు ఓటములు సహజం
### -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు

**పెద్దపల్లి,జనవరి15(సూర్యరేఖ)** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మ్యాదర వేణి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్స్ బుధవారం సాయంత్రం ముగిసాయి.ఇందులో విజేతలైన వారికి స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు బహుమతులను అందజేశాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ..క్రీడల్లో ఓడినా గెలిచినా నైపుణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.తెలుగు వారి సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబింప చేసే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడ అయిన కబడ్డీ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు.యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడతాయన్నారు. ఈ టోర్నమెంట్స్ ను స్ఫూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లో ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.విన్నర్ గా నిలిచిన వెంకట్రావుపల్లి జట్టుకు రూ.10 వేల నగదు బహుమతిని,రన్నర్ గా నిలిచిన కాపులపల్లి జట్టుకు రూ.5 వేల నగదు బహుమతిని,షీల్డ్ లను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్,మాజీ ఎంపిటిసి ఎడెల్లి శంకర్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి,సుకన్య,గాజుల ప్రవీణ్, నల్లపు తిరుపతి,పిట్టల స్వామి,పలువురు పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రధాని నరెంద్ర మోడీకి బిజెపి నాయకులు కృతజ్ఞతలు



**రామాయంపేట,జనవరి15(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో పట్టణ బిజెపి అధ్యక్షులు అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ...గత 2014 సంవత్సరంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్మూర్,నిజాంబాద్ పసుపు రైతులకు ప్రజలకు నన్ను గెలిపించండి.మీ చిరకాల కోరిక పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి రైతులకు లిఖితపూర్వకంగా బాండ్ ఎంపీ ధర్మపురి అరవింద్ రాసి ఇవ్వడం జరిగింది అని గుర్తు చేశారు పార్లమెంట్ లో తన నిజామాబాద్ ప్రజల కోరికలను తీర్చమని భారత ప్రధాని నరేంద్ర మోడీకి విన్నవించి వారి సహాయ సహకారాలతో పసుపు బోర్డును ఏర్పాటు చేయించడం అభినందనీయమన్నారు. ప్రజల మాట నిలబెటి పార్లమెంట్ ప్రజలకు సంక్రాంతి పండుగ కానుకగా రైతులకు పసుపు బోర్డు ఇచ్చి సంతోషాన్ని కలిగించిన వారి చిరకాల కోరిక తీర్చిన ఎంపీ అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయిలో ఏర్పాటు చేసే విధంగా నిజామాబాద్ బ్రాంచ్ ఆఫీసును జాతీయ పసుపు బోర్డు చైర్మన్ మొదటిసారిగా తెలంగాణ రైతు బిడ్డ ఆర్మూర్ నివాసి కార్యకర్త నుండి ఎదిగి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రెండుసార్లు పనిచేసిన గంగారెడ్డిని నియమించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పల్లె గంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పసుపు బోర్డు కృషిలో భాగస్వాములైన కేంద్ర మంత్రులు పీయూష గోయలు,రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,కేంద్ర మంత్రులు బండి సంజయ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈరోజు దేశం ధర్మం ఉన్నది అంటే అది బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేసే ప్రతి కార్యకర్తలు ఉందని వారన్నారు.పది సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రధానిగా చేసిన అభివృద్ధి జాతీయ రహదారుల విస్తరణ, గ్రామీణ రోడ్ల విస్తరణ అదే విధంగా సికింద్రాబాద్ మెదక్ చర్లపల్లి రైల్వే స్టేషన్లో ఆధునీకరణ చర్లపల్లి టర్మినల్ రైల్వే స్టేషన్ అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీకి పార్టీలకు అతీతంగా నిధులు భారీ ఎత్తున పెంచడం అది నరేంద్ర మోడీకే బీజేపీకే చెందుతుంద ని వారు పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో నిజామాబాద్ మరి తెలంగాణలో ప్రజలు బిజెపిపై నమ్మకం ఉంచి పంచాయతీ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తారని విశ్వసిస్తున్నామన్నారు. భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన గొప్ప వ్యక్తి గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ అని వారన్నారు. తెలంగాణలో రాబోయే ఐదేళ్లలో బిజెపి ముఖ్యమంత్రి అవుతారని వారి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ విషయమై ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే రోజులు వచ్చాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల శేఖర్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్,పోలీస్ దేవేందర్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు, వెలుముల సిద్దరాములు బిజెపి రాష్ట్ర నాయకులు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెలుముల రమేష్,ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు, కనకరాజు, లక్ష్మణ్, కళ్యాణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటములు సహజం...

- ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడవద్దు...
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి....



**కొల్చారం,జనవరి15(సూర్య రేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతర గ్రామంలో శనివారం ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలు ప్రారంభం కాగా విజేతలకు స్పాన్సర్లకు బహుమతులను అందజేయడానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామంలోని యువకులంతా ఐకమత్యంతో సోదర భావంతో కలిసిపోయేందుకు ఈ క్రికెట్ పిపిఎల్ పోటీలు దోహదపడతాయని గ్రామంలోని యువకులందరినీ ఒక తాటిపైకి తేవడం అభినందనీయమని నాలుగు టీంల కెప్టెన్ లు బండాల లక్ష్మణ్,రాపోల్ రన్వీర్,కుమ్మరి నరేష్,నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో క్రీడాకారులందరూ తమ అత్యద్భుతమైన ప్రతిభను కనబరిచారని,నేటి కంప్యూటర్ యుగంలో యువత చరవాణితో సమయాన్ని వృధా చేయకుండా ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం వల్ల,క్రికెట్ ఆడటం వల్ల శారీరక దృఢత్వం పెరిగి క్రీడాకారులందరూ బలంగా తయారవుతారని,తద్వారా క్రీడాకారులకు మానసిక ప్రశాంతత లభిస్తుందని,ఆటలో ఎదురయ్యే స్థితిగతులను ఎదుర్కొనే శక్తి వస్తుందని అన్నారు.అనంతరం ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలో విజేతలుగా ఎంపికైన స్పాన్సర్ గా వ్యవహరించిన యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి లోకల్ బాయ్స్ జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.20 వేల రూపాయలు ట్రోఫీని,స్పాన్సర్ గా వ్యవహరించిన వెల్మకన్నె ఎల్లేశం సూపర్ స్ట్రైకర్స్ జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ.పది వేల రూపాయలతో పాటు ట్రోఫీని అందజేశారు.వీరితోపాటు గ్రామంలో పండగల సందర్భంగా యువతకు స్ఫూర్తిదాయకంగా వ్యవహరిస్తూ ప్రతి క్రీడా జట్టును ప్రోత్సహిస్తూ వారిలో ఒకరిగా పాలుపంచుకుంటున్న యాబన్నగారి రవితేజ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.తదనంతరం ఈపిపిఎల్ సీజన్ 2 పోటీలకు గ్రౌండ్ స్పాన్సర్ టిపిసిసి నర్సాపూర్ నియోజకవర్గ డెలిగేట్ సోమన్న గారి రవీందర్ రెడ్డి గ్రౌండ్ స్పాన్సర్,టీ షర్ట్స్ స్పాన్సర్స్ గా,బ్యాట్స్ స్పాన్సర్లు కుమ్మరి సత్యం,మహేశ్వర్ రెడ్డి,బాల్స్ పాన్సర్ జంగం రాజు,వాటర్ స్పాన్సర్ కుమ్మరి శివకుమార్ లకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,గౌరీ శంకర్ గుప్తా,మెదక్ డిసిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి,డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అడిగే రమేష్ కుమార్,ఏల్లుగారి శ్రీనివాసరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ నాయకుడు రవితేజ రెడ్డి,ముత్యం గారి సంతోష్ కుమార్,చిన్నగాపూర్ మాజీ సొసైటీ చైర్మన్ రంగారెడ్డి,ఎమ్మకన్న సంతోష ఎల్లేశం,పాడు నారాయణ, బోయిన యాదగిరి, ఆంజనేయులు, షాదుల్లా, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాత్రియాలలో రేసింగ్ ఛాంపియన్ క్రీడాకారులకు ట్రోఫ్ అందజేత..



**రామాయంపేట,జనవరి15 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాత్రియాల గ్రామంలో కేపీఎల్ సీజన్ 1 క్రికెట్ పోటీలు ముగిశాయి.సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు స్థానిక తాజా మాజీ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం నిర్వహించిన పలు ఫైనల్ పోటీలలో హెూరా హెూరీగా జరిగిన పోటీలలో అందులో రేసింగ్ ఛాంపియన్ సభ్యులు ఫైనల్లో గెలుపొందారు.వారికి నిర్వాహకులు ట్రోఫీ అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్రవంతి రాజేందర్, గ్రామస్తులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాగశాల నిర్మాణానికి భూమి పూజ



**శివంపేట,జనవరి15(సూర్య రేఖ)** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నూతన యాగశాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. భగలముఖి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నూతన యాగశాల,శ్రీ శారదాంబ మాత విగ్రహ ప్రతిష్టకు నిర్ణయించారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బగలాముఖి ట్రస్ట్ వ్యవస్థాపకులు శాస్త్రాల వెంకటేశ్వర శర్మ,తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,పిఎంజి యూత్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భగలాముఖి ట్రస్ట్ వ్యవస్థాపకులు శాస్త్రులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ..భవిష్యత్తు కాలంలో శివంపేట మండల కేంద్రము ఒక ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## పిల్లుట్లలో వాలీబాల్ టోర్నమెంట్....



**శివంపేట్,జనవరి15(సూర్య రేఖ)** శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఎస్సీ వార్డులో వాలీబాల్ టోర్నమెంట్ను కాంగ్రెస్ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ నిర్వహించారు.గెలుపొందిన మొదటి, రెండవ టీములకు పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో నగదు, బహుమతి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గొల్ల స్వామి,దినేష్ రెడ్డి,పిల్లి సుధాకర్, కమ్మరి వినయ్,కమ్మరి శివశంకర్,ముంద్రాతి బాబు,దాసరి కృష్ణ,బాలేష్, వీరేష్,ముస్కురి కన్నయ్య,సంద్ర విష్ణు,బండారి శ్రీకాంత్,బోను స్వామి,పిల్లి ప్రవీణ్ గ్రామ యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు రాజేంద్రనగర్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్,జనవరి 15** రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పర్ పల్లి విద్యుత్ సబ్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం గురువారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలు అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన గోల్డెన్ హైట్స్ కాలనీ, హ్యాపీ హెూమ్స్ కాలనీ,జన చైతన్య,ఫోర్ట్ వ్యూకాలనీ, పరమారెడ్డి హిల్స్,అశోక్ విహార్ కాలనీ,సత్సంగ్ కాలనీ,పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ





**గ్రామ సభల ద్వారా తుది లబ్ధిదారుల ఎంపిక..**
**జనవరి 26 నుంచి 4 నూతన పథకాల అమలు..**
**వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తింపు..**
**20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..**
**ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన**
**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని/పెద్దపల్లి,జనవరి15(సూర్యరేఖ)** అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం మంథనిలోని శ్రీ లక్ష్మీభారతి ఫంక్షన్ హాల్ లో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,నూతన రేషన్ కార్డుల జారీ,తదితర అంశాలపై నిర్వహించిన మంథని నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను,అనర్హులను ఎంపిక చేసి గ్రామ సభల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు.గ్రామ సభల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్,మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు,రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్,సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్, రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు.రాళ్లు రప్పలు ఉన్న భూములు,సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్,ఆహార శుద్ధి పరిశ్రమ),నాలా కన్వర్షన్ జరిగిన భూములు,లేఔట్ ఉన్న భూములు,ఎల్.ఆర్.ఎస్ దరఖా స్తు భూములు,రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూ ముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు.భూమి లేని వ్యవసా య కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని,2023-24 సంవత్స రానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాల కు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు.ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు.జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితాపై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజులలోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ లు నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్క్రూటినీ నిర్వహించి 13.93 లక్షల దరఖాస్తులను మొదటి విడతలో పరిశీలనకు జిల్లాలకు అందిస్తున్నారని,మనకు వచ్చిన దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని,గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొవాలని,ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని,ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు.జనవరి 23లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని,గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రంలోపు నమోదు చేయాలని,జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జడ్పీ సీఈవో,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు..





**ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యం..**
**గర్రెపల్లి మండలం ఏర్పాటుకు కృషి..**
**ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీఆర్ఎస్ కుటిల యత్నాలు..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**

**పెద్దపల్లి,జనవరి15(సూర్యరేఖ)** సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు రూ.10 లక్షల రూపాయలతో తలపెట్టిన సిసి రోడ్డు ప్రనులను బుధవారం ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమ ణరావు మాట్లాడుతూ...ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు.ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్లరేషన్ కార్డులను అందిస్తామన్నారు.గత పది సంవత్సరాల బీఆర్ ఎస్ పాలనలో పేదలు,మధ్యతరగతి కుటుంబాలకు ఒక్క తెల్లరేషన్ కార్డు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు.ఈనెల 26 నుండి రైతు కూలీలకు నెలకు రూ.1 వేయి చొప్పున సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే రైతు భరోసా ఎకరానికి రూ.12 వేలకు పెంచడం జరిగిందని అన్నారు.త్వరలోనే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు.అర్హులైన అందరికీ దశలవారీ గా ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాను ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ గర్రెపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఒకవైపు అభివృద్ధి,మరోవైపు సంక్షేమ పథకాలతో నిత్యం ప్రజల కోసం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు మండిపడ్డారు.రాష్ట్ర ప్రభు త్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తోందని అన్నారు. హుజురా బాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారమే దీనికి అద్దం పడు తుందని చెప్పారు. ప్రభుత్వంపై నిత్యం ఏదో ఒక అంశంను తీసుకొని బురద జల్లుతూ పైశాచిక ఆనందం పొందుతు న్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ముందు పెట్టి బీఆర్ఎస్ అగ్ర నాయకులు పలు కార్యక్రమాల్లో కావాలని రాద్ధాంతం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. కరీంనగర్ లో ఇటీవల జరిగిన సంఘటనలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరును చూసి ప్రజలు ఆయన పట్ల, బీఆర్ఎస్ పట్ల అసహ్యం వ్యక్తం చేస్తున్నారని విజయరమణరావు అన్నారు.కౌశిక్ రెడ్డి చెబుతున్నట్టు అసలు ప్రజా సమస్యలపై ఆయన ప్రస్తావించలేదని,కేవలం రాజకీయ అంశాలు,వ్యక్తిగత దూషణలు చేశారని ఇందుకు తానే ప్రత్యక్ష సాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండారి రమేష్, నామని రాజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు,మాజీ వార్డ్ మెంబర్ లు,ముదిరాజ్ సంఘాల నాయకులు, ఎంపీడీవో, పంచాయతీ రాజ్ ఏఈ, పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు..





**నిజాంపేట,జనవరి15(సూర్యరేఖ)** నస్కల్ రోడ్డు నిర్మాణ కొరకై ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా బుధవారం విద్యార్థులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నస్కల్,నందగోకుల్,రాంపూర్,నగరం,గ్రామాలకు గత రెండు సంవత్సరాల నుండి రోడ్డు బాగోలేకపోవడంతో బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు గురవుతున్నామన్నారు.ఈ నాలుగు గ్రామాల విద్యార్థులుపై చదువుల నిమిత్తం రామాయం పేట,సిద్దిపేట,కు వెళ్లాలన్నా కాలినడకన లేదా రోడ్డుపై వెళ్లే వారిని లిఫ్ట్ అడిగే పరిస్థితి నెలకొందన్నారు.ఇకనైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డు పనులను ప్రారంభించాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలుచేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దుబాసి సంజీవ్, దొంతరమైన దుర్గయ్య,మెట్టులింగం,పాగాలఎల్లం యాదవ్,తీగల స్వామిగౌడ్,విద్యార్థులు అనిల్, బాబు, నవీన్,అనిల్,దయాకర్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంటలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..



**నిజాంపేట,జనవరి15(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,సోదరుడు కంఠారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జ్ఞాపకార్థంగా గ్రామంలో క్రికెట్,టెన్నిస్ బాల్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని కంఠారెడ్డి చంద్రరెడ్డి,చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.ఈ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టు కు 20వేల నగదు బహుమతి అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుంట సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 17న తిరుమల స్వామి ఆలయం వద్ద కొబ్బరికాయల వేలం పాట..



**నిజాంపేట,జనవరి15(సూర్యరేఖ)** మండల పరిధిలోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయం వద్ద 17న కొబ్బరికాయల దుకాణం నిర్వహణ కొరకు వేలం పాటను నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో రవికుమార్ బుధవారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తిరుమల స్వామి దేవస్థానం కళ్యాణ మహోత్సవం జాతర వచ్చే నెల ఫిబ్రవరి 2వ తేదీ నుండి 05 వ తేదీ వరకుమూడు రోజుల పాటు జరిగే జాతర ఉత్స వాలలో కొబ్బరికాయల అమ్మకం, దీపారాధన, పుట్నాలు, ప్యాలాలు, ప్రసాదాలు, విక్రయిం చేందుకు ఈ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వేలం పాటలో డిపాజిట్ చేయాలన్నారు.

## రైతుపై చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ కు వినతి...




**నిజాంపేట,జనవరి15(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని మల్కా చెరువులోని నీటిని గ్రామానికి చెందిన ఓ రైతు మోటార్ ద్వారా తన పొలానికి వాడుకోవడం జరుగుతుందని అట్టి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు తాహసిల్దార్ సురేష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...మల్కా చెరువులో మోటర్ పెట్టడంతో నీటి నిల్వ తగ్గడం జరుగుతుందని,దీని ద్వారా రైతులందరికీ ఇబ్బంది ఎదురవుతాయని,చెరువులో ఉన్న మోటర్ ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కొమ్మట బాగులు,బండారి నర్సింలు,జాల నర్సింలు,స్వామి,ఎల్లం,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం




**ఇరుముడితో శబరి యాత్రకు తరలిన అయ్యప్ప స్వాములు..**

**నిజాంపేట,జనవరి15(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు 48 రోజుల పాటు అయ్యప్ప మాలాధారణ స్వాములు కటోర ఉపవాస దీక్షలను పూర్తిచేసుకుని బుధవారం స్థానిక హనుమాన్ దేవాలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని గురుస్వామి కృష్ణమూర్తి,ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో 7 మంది అయ్యప్ప స్వాములు మాలలు ధరించామని ఇరుముడి కట్టుకుని అయ్యప్ప యాత్రకు బయలుదేరామన్నారు.ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న భక్త జనులకు అయ్యప్ప స్వామివారి కృపా కటాక్షాలు ఉండాలన్నారు.అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అయ్యప్ప స్వాములు ఇరుముడిని కట్టుకొని గ్రామ పూరవీధుల గుండా అయ్యప్ప స్వామి భజన సంకీర్తనలతో శోభాయాత్రగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు రామచంద్రం, శ్రావణ్,సతీష్ తాడెం తిరుపతి,తాడెం శ్రీకాంత్, సాయి, గ్రామస్తులు రంజిత్ గౌడ్,నాయిని వెంకటేశం రెడ్డి శెట్టి రవీందర్,యాద గౌడ్,పన్యాల వెంకటరెడ్డి,వీరమల్లు బాలయ్య, మావురం రాజు,కృష్ణ,కృష్ణమూర్తి,పంజా శ్రీనివాస్, ప్రభాకర్, మోహన్ రెడ్డి,తాడెం వెంకటేష్, నగేష్,చికోటి శ్రీనివాస్,ప్రదీప్ రెడ్డి, రమేష్, కరుణాకర్,బన్నీ,వంశీ, ప్రశాంత్, మధుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




**గండిపేట్,జనవరి 15** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించుకోవడం హర్షించ దగ్గ విషయమని రాష్ట్ర కురుమ సంఘం నాయకుడు బండ సూరి పేర్కొన్నారు.కార్పొరేషన్ సంఘం క్యాలెండర్ ను మంగళవారం రాత్రి సంధ్యానగర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బండ్లగూడ కార్పొరేషన్ కురుమ సంఘం అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వెల్లడించారు.సంఘం ఆధ్వర్యంలో సంఘసేవ,సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్పొరేషన్ సంఘ అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మణులు మాట్లాడుతూ... కులస్తులంతా సమిష్టి కృషితో క్యాలెండర్ ను రూపొందించి ఆవిష్కరించుకున్నట్టు వెల్లడించారు. నూతన సంవత్సర క్యాలెండర్ను ప్రతి కుల సోదరునికి అందజేస్తామన్నారు.ప్రతి కులస్తుడు తమ ఇంట్లో తప్పనిసరిగా క్యాలెండర్ను ఏర్పాటు చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా హార మైసమ్మ దేవాలయ నిర్మాణ దాత అయిన బండ సూరిని కులస్తులు అంతా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు,కుల సోదరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి




## భద్రత వారోత్సవాల సందర్భంగా కరపత్రాల పంపిణీ.. ఎంవిఐలు రవీందర్ రెడ్డి, ఉమా,శ్రీనివాస్

**ఉప్పల్,జనవరి15 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్టిఏ)లో రోడ్డు మాసోత్సవాల సందర్భంగా బుధవారం అవగాహన ర్యాలీ కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉప్పల్ మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు రవీందర్ రెడ్డి,ఉమ,శ్రీనివాస్ లు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరిగే ఆస్కారం లేదని పేర్కొన్నారు.ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు.రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా కార్యాలయం సిబ్బంది ఏవో కామేశ్వరి, పాల్, అరుణ్, అభిలాష్, స్టీపెన్, అమృత్, కానిస్టేబుళ్లు హరి,రాజ్ కుమార్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## ఊరూవాడా జోరుగా మకర సంక్రాంతి పండుగ సంబరాలు..





**నిజాంపేట,జనవరి15(సూర్యరేఖ)** సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భోగి మంటలు వేసి వాటి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.భోగి.. భోగభాగ్యాల పర్వదినం. కొత్త వెలుగులు,కొత్త ఆనందాలు ప్రతి ఇంటా నిండాలని కోరుకుంటూ ఊరూరా,వాడ వాడల్లో జనం భోగి మంటలను వేశారు. మంగళవారం ఉదయం భక్తిశ్రద్ధలతో పూజించుకొని మకర సంక్రాంతి సందర్భంగా ఉదయాన్నే మహిళలు లేచి వాకిలలో కల్లాపు చల్లుకుని వివిధ రూపాలలో రంగవల్లులను వేసుకొని సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత చాటుకున్నారు.మరి కొందరు దేశభక్తిని చాటేలా వాకిళ్లలో ముగ్గులు వేసుకున్నారు. యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేశారు.నిజాంపేట మండల గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మహంకాళి రామ మందిర్ దేవాలయ షెడ్ కు శంకుస్థాపన చేసిన పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,జనవరి 15 (సూర్యరేఖ)** శ్రీ మహంకాళి రామ మందిర్ హబ్సిగూడ కాకతీయ నగర్ స్ట్రీట్ నెంబర్ -1 లోని దేవాలయంలో నూతనంగా ఎన్నికైన దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షెడ్ శంకుస్థాపనకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి శ్రీ రామ మందిర్ ఛైర్మెన్ బాబురావు,దేవాలయ ధర్మకర్తలు విపిన్ అగర్వాల్,రమాకాంత్ రెడ్డి,రఘు,అమరవాణి, ధర్మ రాజు,రాఘవేంద్ర ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి,పేట మురళి ముదిరాజ్, కంది శ్రవణ్ రెడ్డి,ధర్మ నాయక్,శ్రీధర్ రెడ్డి,కృష్ణరెడ్డి,జావేద్,నర్సింగ్ రావు, శంకర్, సాయి, శ్రవణ్ వెంకటేష్, రాఘవేందర్, కుమార్, రామకృష్ణ, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సమేతంగా పతంగులు ఎగరవేసిన కార్పొరేటర్ బంధాల గీత ప్రవీణ్ ముదిరాజ్




**ఉప్పల్,జనవరి15(సూర్యరేఖ)** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా ఆనందో ఉత్సవాలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా పతంగులు ఎగరేసి సంక్రాంతి పండుగను ఎంజాయ్ చేశారు. అనంతరం కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...సంక్రాంతి పండగ అంటేనే ప్రతికూలతను వదిలిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని చెప్పారు.మన సంస్కృతిని ముందు తరాలకు అందించేందుకు పండుగలే వారధి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్నేహితులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్,జనవరి 15 (సూర్యరేఖ)** చిన్ననాటి స్నేహితులతో కలిసి సంక్రాంతి సంబరాలను ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్ననాటి మిత్రులతో పతంగులు ఎగురవేసి ఆనందంగా గడిపి. చిన్ననాటి మదుర జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ. రైతులను రాజుగా మార్చే పండుగ పంట చేలు కోతలతో ఇచ్చే కానుక కమ్మనైన వంటలతో కడుపు నింపే కనుమ, భోగి సంక్రాంతి అందరి ఇంట్లోనూ జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.

# సందడి సందడిగా సంక్రాంతి సంబరాలు..





**ఘనంగా సంక్రాంతి సంబరాలు..ప్రత్యేక ఆకర్షణగా రంగవల్లులు**
**ఉత్సహాంగా గాలిపటాలు ఎగురవేసిన యువకులు**

**రాజేంద్రనగర్,జనవరి 15** మూడు రోజుల ముచ్చటైన సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు. నగర శివారు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకున్నారు.కొత్త సంవత్సరంలో మకర సంక్రాంతి వేడుకలు అంబురాన్నంటాయి.వలస పోయినవారు, బంధువులు, ఆడపడుచులు,కొత్త అల్లుల్ల రాకతో ఎక్కడ చూసినా సందడి నెలకొంది. మొదటి రోజు భోగి,రెండోరోజు సంక్రాంతి,మూడో రోజు కనుమ పండుగలను జరుపుకున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటా వాకిళ్లు రంగవల్లులతో నిండిపోయాయి. మహిళలు,యువతులు ఉదయాన్నే లేచి ఇండ్ల ముందు ముగ్గులు వేశారు. పక్కింటి..ఎదురింటి వాళ్లతో పోటీపడి అందమైన ముగ్గులను నేలదించారు.రంగవల్లులతో తెలుగు వాకిళ్లన్నీ ఇంద్రధనుస్సులోని హరివిల్లులయ్యాయి. మహిళలు, యువతులు సంప్రదాయాలు ఉట్టిపడేలా ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులువేశారు. యువకులు కేరింతలు కొడుతూ డీజీలు



పెట్టి పతంగులు ఎగురవేశారు.చిన్న పెద్ద తారకామ్యం లేకుండా ప్రతి ఒక్కరు సంక్రాంతి సంబరాల్లో మునిగితేలారు.

# నార్సింగిలో డబుల్ మర్డర్ కేసులో ట్విస్ట్..రెండో ప్రియుడే మట్టుబెట్టాడు







**గండిపేట్,జనవరి 15** నార్సింగి పుప్పాలగూడ జంట హత్య కేసులో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది.మృతురాలి రెండో ప్రియుడే వారిని మట్టుబెట్టినట్లు పోలీసుల విచారణలో తేలింది.ఇరువురి మధ్య కొంత కాలంగా అక్రమ సంబంధం కొనసాగుతున్నట్టు గుర్తించారు.మృతులను మధ్యప్రదేశ్‌కు చెందిన అంకిత్ సాకేత్,ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందుగా గుర్తించారు.వివరాల ప్రకారం..నార్సింగిలోని అనంత పద్మనాభ స్వామి ఆలయం గుట్టలో జంట హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.అక్రమ సంబంధమే వీరి హత్యకు కారణమైనట్టు పోలీసులు తెలిపారు.అంకిత్ సాకేత్‌కు వివాహిత బిందూతో గత పరిచయం ఏర్పడింది. బిందుకు ముగ్గురు పిల్లలు ఉన్నట్టు సమాచారం.ఇరువురి మధ్య కొంత కాలంగా అక్రమ సంబంధం కొనసాగుతోంది.ఈ నెల 11న బిందును సాకేత్ ఎల్బీనగర్ నుంచి నానక్ రామ్ గూడకు పిలిపించాడు.బిందును తన స్నేహితుడి రూమ్‌లో ఉంచాడు.తర్వాత ఇద్దరు కలిసి పుప్పాలగూడ గుట్టల వద్దకు వెళ్లినట్లు పోలీసులు నిర్ధారించారు.అనంతరం, అక్కడ ఏకాంతంగా గడిపారు. అయితే,సాకేత్‌కు తెలియకుండా మరో యువకుడితో బింధు ప్రేమాయణం సాగించింది.మరో ప్రియుడు..వీరిద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాడు.ఈ క్రమంలో ఒక్కసారిగా బిందుపై దాడి చేశాడు.బండరాళ్లతో బాది హత్య చేశాడు. సాకేత్ అక్కడి నుంచి పరుగులు పెట్టాడు. పారిపోతున్న సాకేత్‌పై కూడా అతడు దాడికి పాల్పడ్డాడు.తన వద్ద ఉన్న కత్తితో విచక్షణారహితంగా పొడిచి హత్య చేశాడు. అనంతరం ఇద్దరి ముఖాలపై బండరాయితో దాడి చేసి పరారయ్యాడు.హంతకుడి కోసం మూడు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.ఇదిలా ఉండగా..వీరిద్దరి హత్య కన్నా ముందు అంకిత్ అదృశ్యమైనట్టు గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా..వనస్థలిపురంలో బిందుపై మిస్సింగ్ కేసు నమోదైంది. నిన్న నార్సింగిలో ఇద్దరి హత్య జరిగింది

## మాంజాతో సాఫ్ట్ వేర్ ఉద్యోగి మెడకు గాయం



**ఉప్పల్,జనవరి 15 ( సూర్యరేఖ)**ఉప్పల్ స్టేడియం మెట్రో స్టేషన్ వద్ద చైనా మాంజా తగిలి సంవర్ధన్(29) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి మెడకు గాయం అయింది.కుషాయిగూడ నాగార్జున కాలనీ చెందిన ఆయన విధుల నిమిత్తం ఉప్పల్ లోని డీఎస్ఎల్ కు వెళ్తుండగా ఉప్పల్ స్టేడియం మెట్రో స్టేషన్ వద్ద మెడకు మాంజా చుట్టుకుని తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు హాస్పిటల్ కు తరలించి వైద్యం అందిస్తున్నారు.

## మహా రుద్ర యాగంలో పాల్గొన్న 108 మంది వేద పండితులు..



**నిజాంపేట,జనవరి15(సూర్యరేఖ)** మదనానంద శివారాధన పరిషత్ వారి ఆధ్వర్యంలో ఉజ్జయిని మహాకాళేశ్వర సన్నిధానంలో మహా రుద్ర యాగ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కు సంబంధించి 108 మంది వేద పండితులు పాల్గొన్నారు.లోక కళ్యాణం కోసం సనాతన హైందవ ధర్మ పరిరక్షణ కోసం అవంతిక నగరం ఉజ్జయిని క్షేత్రంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ మహా యాగంలో నిజాంపేట గ్రామ పురోహితులు వేలేటి విశ్వేశ్వర శర్మ,సోదరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఐదు రోజులపాటు జరిగే ఈ యాగం శనివారంతో ముగుస్తుందన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి..

**ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి**





**ఉప్పల్,జనవరి15(సూర్యరేఖ)** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మోడ్రన్ బేకరీ కార్మికులకు రహదారి భద్రతపై ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీమాధవి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ...వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనంలో ప్రయాణించినప్పుడు సీటు బెల్టు తప్పక ధరించాలని,అతివేగం ప్రమాదకరమని వివరించారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్ వినియోగించరాదని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని వెల్లడించారు.ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే భద్రంగా ఇంటికి చేరుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట,జనవరి 15 (సూర్యరేఖ)** శివంపేట్ మండల పోతులబొగుడ గ్రామంలో మృతి చెందిన చాకలి మోహన్ బాబు కుటుంబాన్ని ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పరామర్శించారు. అలాగే,వారి సొంత నిధుల నుండి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పత్రాల ప్రశాంత్ గౌడ్,పెంటాగౌడ్,నాగరాజు గౌడ్,నర్సింలు,శ్రీకాంత్ గౌడ్,చాకలి రవి,తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో పాల్గొని పతంగులు ఎగరవేసిన తండ్రి కూతురు





**రామాయంపేట,జనవరి15(సూర్యరేఖ)** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని గుడాల లింగం మ్యాగీతో పాటు రామారావు నిఖిల్ ఆనందో ఉత్సవాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పతంగులు ఎగరేసి సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... సంక్రాంతి పండగ అంటేనే ప్రతికూలతను వదిలిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని చెప్పారు. మన సంస్కృతిని ముందు తరాలకు అందించేందుకు పండుగలే వారధి అని పేర్కొన్నారు.

## ఇళ్ల ముంగిట కళకళలాడిన రంగవల్లులు.






**పతంగులతో సరదాగా పిల్లలు,పెద్దలు..**
**ఎక్కడ చూసినా సంబురాలే..**
**రామాయంపేట ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు..**

**రామయంపేట,జనవరి15 (సూర్యరేఖ)** పాతకు స్వస్తి పలికి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ ఆనందంగా గడిపారు. ముంగిళ్లను శుభ్రపరిచి, అందమైన ముగ్గులువేశారు. గొబ్బెమ్మలను పెట్టి,పూలు, నవధాన్యాలు పెట్టి అలంకరించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో పిడకలు, పూలు, రేగిపండ్లు, నవధాన్యాలను విక్రయించారు. చిన్నారులు పతంగులను ఎగురవేస్తూ గంతులు వేశారు. దీంతో ఎక్కడచూసినా పండుగ సందడే కనిపించింది. మంగళవారం సంక్రాంతి పండుగను నిర్వహించుకునేందుకు రామాయంపేట పట్టణ ప్రజలు సిద్ధమయ్యారు. రంగు రంగుల రంగవ ల్లులు వేసేందుకు మహిళలు రంగులను కొనుగోలు చేశారు. పిండి వంటలను సిద్ధం చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కుటుంబ సభ్యు లంతా ఒకే చోట చేరడంతో ప్రతి ఇంటా సందడి నెలకొంది. బుధవారం కనుమ పండగను నిర్వహించనున్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి




**రామగిరి ఖిల్లాను టూరిజం హబ్ గా మార్చండి..**
**కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి..**
**మంథని/పెద్దపల్లి,జనవరి15(సూర్యరేఖ)**

కాళేశ్వరం,మంథని,రామగిరిని ఆధ్యాత్మిక వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉందని, దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయన్నారు. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు)ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారని, ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నామని, ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయని అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముందని తెలిపారు. సోమ్ నాథ్,కేదార్ నాథ్, మహాకాళేశ్వర్,అయోధ్య,కాశీల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక,ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయోచ్చని,ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించామని దీని అమలుకు కేంద్రం సహకరించాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్రఉందని రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉందని రాముడి ఆలయాలు,జలపాతాలు,ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయన్నారు. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయని ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి



చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన జానపద నృత్యాలు..




**ఉప్పల్,జనవరి15(సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని సందడి చేసారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గంగిరెద్దులు, హరిదాసులు, బుడబుక్కల, జంగమదేవరులు, ఎరుకల సాని, జానపద నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నవి. బుధవారం రమణిసిద్ధి ఆధ్వర్యంలో కిరణ్మయి బోనాల,బాలాజీ శిష్య బృందం కొలువైతివారంగా సాయి, దశావ తారం,కులుకగా నడవరో మొదలైన అంశాలను సమైక్య,దుర్గ,నారాయణి,సాయి ప్రశంస, మైథిలి శరణ్య, స్వప్న, శ్రీనిజ,ఆర్వీ,శాన్వి,శ్రేయ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు సుధామాల ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు


## సంక్రాంతి పండుగ సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్..




**శివంపేట,జనవరి15 (సూర్యరేఖ)**శివంపేట మండలంలోని పోతుల బోగుడ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. టోర్నీలో గెలుపొందిన విజేతలకు ప్రైజ్ నగదు రూ.8 వేలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి అందజేశారు. గెలుపొందిన సభ్యులకు వాలీబాల్ కిట్ అందజేయడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా యువకులకు తమ వంతు సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా చింతల కరుణాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సికెఆర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి..

**శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ పెండ్యాల సాయిమాలిక్**



**రాజేంద్రనగర్,జనవరి15**

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ పెండ్యాల సాయిమాలిక్ అన్నారు. మకర సంక్రాంతి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం హిమాయత్ సాగర్ చౌడమ్మ ఆలయంలో అమ్మవారిని ఆయన బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెండ్యాల సాయి మాలిక్ మాట్లాడుతూ...ప్రతి యేటా సంక్రాంతి పండుగ తర్వాత చౌడమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ పూజ కార్యక్రమాలకు హాజరు కావడం సంతోషంగా ఉందని వివరించారు.




# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి జన్మదిన వేడుకలు

**పాల్గొని వేడుకలు నిర్వహించిన అంబేద్కర్,జగ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ చైర్మెన్ పచ్చ నర్సింగ్ రావు**

**రాజేంద్రనగర్,జనవరి15(సూర్యరేఖ)**మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని అంబేద్కర్,జగ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ చైర్మెన్ పచ్చ నర్సింగ్ రావు అన్నారు.మాయావతి 69 వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ చౌరస్తాలో ఆమె జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. మాయావతి ముఖ్యమంత్రిగా తనదైన ముద్రను వేశారని గుర్తు చేశారు.ఆమె నిరంతరం ప్రజల కోసం పరితపించే గొప్ప మహానీయురాలని కొనియాడారు.అలాంటి నాయకురాలి సారథ్యంలో అభివృద్ధితో పాటు సమాజంలో అసమానతలు తొలగి అందరూ సంతోషంగా ఉంటారని తెలిపారు.మాయావతి ఇదే విధంగా నిరంతరం ప్రజలకోసం పని చేస్తూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓనం నరసింహ్మ,డాక్టర్ పచ్చ అనిత కుమారి,కేసారం శంకర్రావు,బీఎస్పీ శ్రీనివాస్, జర్నర్ సెక్యూరిటీ వీర్లపల్లి నవీన్ కుమార్,ప్రీతం రాజు, పతియారానరసింహ,మంత్రి చంద్రశేఖర్,దాసరి రమేష్, బండి నరసింహా,దేశాల భూపాల్,ఈ. వేణు,జెంట్స్, సంజు, షాబాద్ రవి తదితరులు పాల్గొన్నారు.




# కన్నుల పండుగగా ప్రారంభమైన సౌడమ్మ అమ్మవారి జాతర వేడుకలు





**జాతరకు హాజరైన బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**రాజేంద్రనగర్,జనవరి15** హిమాయత్ సాగర్ శ్రీశ్రీశ్రీ బంగారు సౌడమ్మ అమ్మవారి జాతర కన్నుల పండుగగా ప్రారంభమైంది.ప్రతి సంవత్సరం సంక్రాంతి జాతర మొదటి రోజు అమ్మవారికి బోనాలు,వడి బియ్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ మేరకు ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దేవాలయ కమిటీ అధ్యక్షులు పి.యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు జాతరకు హాజరై ఆలయ దర్శనం చేసుకున్నారు.ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి డి.సత్యనారాయణ ముదిరాజ్,ఉపాధ్యక్షులు పి.నాగేష్ యాదవ్ మహేష్ యాదవ్, జె.అంజయ్య, పి.జ్ఞానేశ్వర్, పి.తరుణ్ యాదవ్,కమిటీ సభ్యులు డి.అనురాగ్, ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర చైర్పర్సన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్,బిజెపి నారాయణ పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, కోత్వాల్‌గూడ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు,పాడేం సుధాకర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# కన్నుల పండుగగా సంక్రాంతి వేడుకలు






**యువకులతో కలిసి గాలిపటాలు ఎగురవేసిన మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ**

**రాజేంద్రనగర్,జనవరి15** మైలార్ దేవ్ పల్లిలో సంక్రాంతి ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి.మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ నివాసం వద్ద సంక్రాంతి వేడుకల సందర్భంగా గాలిపటాలు ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ. సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని వివరించారు.యువత సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం, వారితో కలిసి ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడికె అర్జున్, బీఆర్ఎస్ కార్యకర్తలు శివరాజ్,బెల్లంపల్లి వెంకటేష్ కుమార్,భగవాన్ దాస్,అశోక్ కుమార్,రవి ఆనంద్,రిషి రాయుడు,శంకరం సత్యనారాయణ,సంతు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాగశాల నిర్మాణానికి భూమి పూజ..



**శివంపేట,జనవరి15 (సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నూతన యాగశాల నిర్మాణానికి భూమి పూజ చేశారు.భగలముఖి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నూతన యాగశాల మరియు శ్రీ శారదాంబ మాత విగ్రహ ప్రతిష్టకు నిర్ణయించారు.ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా భగలాముఖి ట్రస్ట్ వ్యవస్థాపకులు శాస్త్రులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ...భవిష్యత్తు కాలంలో శివంపేట మండల కేంద్రము ఒక ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బగలాముఖి ట్రస్ట్ వ్యవస్థాపకులు శాస్త్రాల వెంకటేశ్వర శర్మ, తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,పిఎసిఎస్ యూత్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధితుడి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేసిన

**ఎస్ పిఎల్ ప్రీమియర్ లీగ్ కింగ్స్ లెవెన్ టీం కెప్టెన్ సంగన్నగారి మల్లేష్ గౌడ్.**




**కొల్చారం,జనవరి 15(సూర్యరేఖ)** కొల్చారం మండలం సంగాయిపేట గ్రామానికి చెందిన పేద రైతు నగరం నవాజ్ ఇల్లు ఐదు రోజుల క్రితం ప్రమాదవశాత్తు షాక్ సర్క్యూట్ తో దగ్ధమైంది సుమారు రెండు లక్షల వరకు నష్టం జరిగింది.ఈ విషయాన్ని జీవించుకోలేక యువత మొత్తం ఏకతాటిగా వచ్చి సంగాయిపేట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టు వారికి, సంగన్నగారి మధుసూదన్ గౌడ్,ప్రకటించినటువంటి రూ.20 వేలు నగదును బాధితుడు నగరం నవాజ్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగన్నగారి మధుసూదన్ గౌడ్,దర్జీ రాజు,టీమ్ మెంబర్స్ ప్రశాంత్ రెడ్డి, ఉరడి నరసింహులు, నాగరాజు,కోటేశ్వరచారి,నిఖిల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సోని ప్లాస్టిక్ అధినేత రాజు నాగోరీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ



**రాజేంద్రనగర్,జనవరి15** సోనీ ప్లాస్టిక్ అధినేత రాజు నాగోరీ మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ సమక్షంలో జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.వెంకటేష్ కురుమ,రాజు నాగోరీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...రాజు నాగోరీ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అనిల్ అంగత్,అశోక్ కుమార్ రాయుడు, సునీల్ రిషి,ఉప్పల్ శ్రీను,రమేష్,సంతోష్,అమర్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**రామయంపేట,జనవరి 15(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో ఇటీవల ఆన్ లైన్ లో లోన్ డబ్బులు తీసుకొని అప్పుల పాలై హైదరాబాదులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న చాకలి ప్రశాంత్ బాధిత కుటుంబాని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...చాకలి ప్రశాంత్ బాధిత కుటుంబానికి తాము పార్టీ తరపున భార్య పిల్లలకు ఎల్లపుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మెగా హీరోకి తప్పని పైరసీ కష్టాలు

## లోకల్ ఛానల్‌లో ప్రసారం అయిన 'గేమ్ ఛేంజర్'


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం చ%ఖుజమష్ట్రవజఱఅవఋ% అని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరికి మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

# 50 ఏండ్లు పూర్తి చేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్

## నాగార్జున స్పెషల్ వీడియో

టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్‌ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. ”రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్ట్‌లు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటీకి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.






# '90స్ మిడిల్ క్లాస్ బయోపిక్'కి సీక్వెల్

గత ఏడాది చ90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రొడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం చ90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హాసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.

# సంక్రాంతి సందర్భంగా విజువల్ వండర్ “కుంభస్థలం” టైటిల్ పోస్టర్ విడుదల !!!

ఏకెఎస్ ఫిలిమ్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న చిత్రం కుంభస్థలం. రాకీ శర్మన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు, అజార్ షైక్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజయ్ ఘోష్, అర్చన, దివి, బాహుబలి ప్రభాకర్, నాగ మహేష్, బలగం సంజయ్, చిత్రం శ్రీను, వెంకటేష్ ముమ్మిడి, వినోద్ కుమార్ ఆల్వ, దిల్ రమేష్ తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. డివైన్ మైతలజికల్ జానర్ లో తెరకెక్కుతున్న కుంభస్థలం సినిమా టైటిల్ పోస్టర్ ను సంక్రాంతి సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేశారు. దాదాపు సగం వరకు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఏప్రిల్ లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. పుణె, ముంబై, అలీ బాగ్, మహాభళేశ్వర్, హైదరాబాద్ లలో అందమైన లొకేషన్స్ లో ఈ మూవీని షూట్ చెయ్యడం జరిగింది. గ్రాఫిక్స్, యానిమేషన్స్ , వివిఎఫ్‌ఎక్స్ ఈ సినిమాలో ప్రధానంగా హైలెట్ కాబోతున్నాయి. అందుకు ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత అజార్ షేక్ నిర్మిస్తున్నారు. ఎమ్ ఎల్ రాజా సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు శిరీష్ ప్రసాద్ ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. దర్శకుడు రాకీ శర్మన్ కుంభస్థలం సినిమాను విజువల్ వండర్ గా ఈ మూవీని చిత్రీకరిస్తున్నారు. త్వరలో ఈ మూవీ ఫస్ట్ లుక్ ను త్వరలో విడుదల చేయబోతున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఈ సినిమా ఉంటుందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.






పొంగల్ స్పెషల్..

# రజినీకాంత్ 'జైలర్ 2' టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్ రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన ఈ టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,